నూతన సంవత్సరం వెలుగులు నింపాలి

విశాలాంధ్ర - అనపర్తి : నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులకు నియోజకవర్గంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే అభిమానులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, అంగన్వాడీ కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.రెడ్డి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి , జెడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, సత్తి సూరారెడ్డి(పొలమూరు), నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణా రెడ్డి, నల్లమిల్లి కాంతమ్మ అమ్మి రెడ్డి తదితరులు ఉన్నారు.

సామర్లకోట ...

విశాలాంధ్ర - సామర్లకోట : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ చైర్మన్ ఆవాల రాజేశ్వరి లక్ష్మీనారాయణ ఇంటి వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పలువురు నాయకులు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. చైర్మన్ ఆవాల కేక్ కట్ చేసి అందరికీ శుభాలు జరగాలని అన్నారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు ఇంటి వద్ద పెద్దాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఇంటి వద్ద నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక ఏర్పాటు చేశారు. నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

కాట్రేనికోన..

విశాలాంధ్ర - కాట్రేనికోన : ముమ్మిడ వరం శాసనసభ్యులు, అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్ నూతన సంవత్సర వేడుకలును ఆదివారం మహాపాల చెరువు వద్ద గ్రాండ్ పార్కులో ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సతీష్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే సతీష్ మాట్లాడుతూ ముమ్మిడివరం నియోజకవర్గం ప్రజానీకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముమ్మిడివరం మున్సిపల్ చైర్మన్ ప్రవీణ్, కాట్రేనికోన జడ్పిటిసి నేల కిషోర్, మండల పరిషత్తు వైస్ చైర్మన్ సాన బోయిన నాగేశ్వరరావు, ఏడిద చక్రపాణిరావు, పి చిట్టి రాజు, సంసాని నాగేశ్వరరావు, పెయిల చిట్టిబాబు, బొక్క రమణ, నాతి సత్యనారాయణ, చిన్నారావు శుభాకాంక్షలు తెలిపారు.

సీతానగరం

విశాలాంధ్ర-సీతానగరం : మండలం లోని వివిధ గ్రామాల్లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, జెడ్పీటీసీ చలమల వెంకట లక్ష్మి సుజిరాజు లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. యువకులు, విద్యార్థులు ఒకరి కొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎస్ఐ శుభ శేఖర్ అవాంఛనీయమైన ఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

రూ.2,750 పెన్షన్‌తో వృద్ధుల ఆనందం

విశాలాంధ్ర - తాళ్ళపూడి : వృద్ధాప్య పెన్షన్ విషయంలో జగనన్న చెప్పింది చెప్పినట్లు చేయటంతో పెన్షన్ దార్లు ఆనందానికి హద్దులు దాటాయని తాళ్లపూడి ఎంపీపీ జొన్నకుటి పోసిరాజు అన్నారు. చాలా గ్రామాల్లో ఆదివారం ఆయన పర్యటించారు. వృద్ధులుకు హామీ ఇచ్చిన మేరకు ఈ నెల నుండి మరో రూ.250 పెంచి రూ.2750 అందజేయడంతో వృద్ధులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ మేరకు పెద్దేవం, మలకపల్లి గ్రామం లో ఆయన పర్యటించారు.

అందరికీ మంచి జరగాలి

విశాలాంధ్ర -కైకలూరు: నియోజకవర్గ ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలను వైసీపీ రాష్ట్ర నాయకులు బొడ్డు నోబుల్ ఆదివారం తెలియజేశారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు కలుగజేయాలని, అందరికీ మంచి జరగాలని కోరారు. జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. సీఎం జగన్ పాలనలో అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. రాష్ట్రాన్ని ఆర్థిక అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ప్రజలందరూ జగనన్నకు తోడుగా ఉండాలని అన్నారు. 2024లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌ను ఎన్నుకోవాలన్నారు. ఎన్జీవోస్ కాలనీలోని నోబుల్ నివాసానికి నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున బొడ్డు చేరుకుని ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు, పూలమాలలు, దుస్సాలు వాలు, స్వీట్స్, పండ్లు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ నాయకులు, అధికారులు,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, కార్యకర్తలు,అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలి

విశాలాంధ్ర -ముసునూరు: నూతన సంవత్సరంలో అందరూ సుఖ సోంతోషాలు, ఆయురారోగ్యాలతో వుండాలని వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయన అన్నారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో జడ్పిటిసి సభ్యులు వరికూటి ప్రతాం ఎంపిపి రాపర్ల కృష్ణకుమారి,వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయన, సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,ఎంపిడివో జి.రాణీ,ఈఒపిఆర్‌డి బసవరాజు అచ్యుత సత్యనారాయణ, తహసీల్దార్ దాసరి సుధ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

లింగపాలెం మండలంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - లింగపాలెం : నూతన సంవత్సర వేడుకలను లింగపాలెం మండలంలో ఘనంగా జరిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో తహసీల్దార్ ఆర్.వి.మురళీకృష్ణ, ఎంపిడిఓ ఆశీర్వాదం, మండల విద్యాశాఖాధికారి రామారావు, ఎస్ఐ చెన్నారావులు కేక్ కట్ చేశారు. మండల పరిషత్ అధ్యక్షురాలు ముసునూరు వెంకటలక్ష్మి, జడ్పిటిసి హరినాథ్‌రాజ్ తన స్వగ్రామంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. నూతన సంవత్సరంలో దేవుని కృప ప్రజలపై ఉండాలని కోరుతూ ప్రార్ధనలు చేశారు. పలు చర్చిలలో మహిళలు కేకలు కట్ చేశారు. ఈ వేడుకల్లో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అన్ని పార్టీల నాయకులు ఆయా గ్రామాలలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు.

కోనసీమ రైతాంగ అభ్యున్నతికి కృషి

బ్యారేజ్ గేట్ల మరమ్మతులకు రూ.28.51 లక్షలు

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పూర్తిగా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, తొలి ప్రాధాన్యతగా రైతాంగ సంక్షేమాన్ని కాంక్షించి గోదావరి నదికి జూలై , ఆగస్టు మాసాలలో సంభవించిన భారీ వర్షాలు మూలంగా ధవలేశ్వరం వద్ద బ్యారేజ్ గేట్లు మరమ్మతులకు గురికావడంతో వాటి మరమ్మత్తుల నిమిత్తం జిల్లా మినరల్ ఫౌండేషన్ నిధుల నుంచి రూ. 28.51 లక్షలు విడుదలకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా 2023 నూతన సంవత్సరంలో తొలి సంతకం చేశారు. ఈ మరమ్మతు పనులను ధవలేశ్వరం ఎడ్వర్క్ కార్యనిర్వాహక ఇంజనీర్‌కి అప్పగించారు. కలెక్టర్ మాట్లాడుతూ కోనసీమ జిల్లా రైతాంగం అభ్యున్నతికై అన్ని విధాల చర్యలు తీసుకోవడంతో పాటు వ్యవసాయ రంగాన్ని లాభ సాటిగా మార్చే దిశగా అహర్నిశలు చర్యలు చేపడుతున్నామన్నారు. బ్యారేజ్‌పై గుంతలను పూడ్చి రోడ్డు వేయుటకు రూ. 29.50 లక్షల మంజూరు చేసి మరమ్మత్తు పనులను జిల్లా రహదారులు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్‌కి అప్పగించామన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మండపేటలో విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యార్థం టైలరింగ్, బ్యూటీషన్ కోర్సులకు సంబంధించి కంప్యూటర్లు ల్యాబ్ పరికరాలకు రూ. 18.70 లక్షలు శాసన మండలి సభ్యులు తోట త్రిమూర్తులు అభ్యర్థన మేరకు మంజూరు చేయడం జరిగిందన్నారు. రాజోలునియోజకవర్గం లో డ్రెన్ల నిర్మాణానికి గాను శాసనసభ్యులు రాపాక వరప్రసాద రావు అభ్యర్థన మేరకు రూ.20 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. పి గన్నవరం శాసన సభ్యులు కొండేటి చిట్టిబాబు అభ్యర్ధన మేరకు నియోజకవర్గ పరిధిలో సీసీ డ్రెన్ల నిర్మాణం కొరకు రూ.20 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు చెప్పారు.

అనాథలను ఆదుకుంటేనే మానవ జన్మకు సార్ధకత

విశాలాంధ్ర - అమలాపురం : స్థానిక బ్యాంకు వీధి కృష్ణారావు పేటలో శ్రీ కామాక్షి పీఠం మందిరమందు కామాక్షి దేవి ట్రస్టులో కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం నూతన సంవత్సర వేడుకలను అనాధ బాల బాలికలతో కలిసి జరపుకున్నారు. కేకు కట్ చేసి బాలలకు పంచిపెట్టారు. అనంతరం రామోజీరావు ఫౌండేషన్ హైదరాబాద్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్‌ను కలెక్టర్ ప్రారంభించారు. తొలుత కొంకాపల్లి రామకృష్ణ నగర్‌లో కుటుంబాలకు చెందిన పిల్లలతో కేకు కట్ చేసి బాలలకు పంచారు. బాలలకు నోట్ బుక్స్, పెన్నులు, స్వీట్లు పంచారు. అనంతరం స్థానిక మానసిక దివ్యాంగుల కేంద్రంలో కేక్ కట్ చేసి దివ్యాంగులకు పంచి పుస్తకాలు పెన్నులు, స్వీట్లు పంచారు. ఆయా సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అందుబాటులో ఉంటా

విశాలాంధ్ర - కాకినాడ: మండల కేంద్రమైన కిర్లంపూడిలో సొసైటీ చైర్మన్ చదలవాడ బాబీ నివాసంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు అభిమానులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కిర్లంపూడి, చిల్లంగి, జగపతినగరం, వేలంక, సింహాద్రిపురం తదితర గ్రామాల నుండి భారీగా అభిమానులు, వైస్సార్సీపీ శ్రేణులు తరలివచ్చి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు. బాబి మాట్లాడుతూ , కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు దోమాల గంగాధర్, సర్పంచ్ కాలపురెడ్డి కాశీ విశ్వనాథం, నంది బాలకృష్ణ, ఎంపీటీసీ రాపేటి గంగాభవాని ప్రసాద్, సిగటాపు కృష్ణారావు, గౌతు మూర్తి, జోకా శ్రీను, ఇసరపు సూరిబాబు యాదవ్, ముత్తా పెదకాపు, అడబాల శ్రీను, శెట్టి నాగేశ్వరరావు మండలంలోని పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, బాబీ అభిమానులు అధిక సంఖ్యలో విచ్చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు.

ఎంపీ చింతాకు శుభాకాంక్షల వెల్లువ

విశాలాంధ్ర -అమలాపురం: అల్లవరం మండలం మొగళ్లమూరు లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీ చింతా అనురాధను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి పెద్ద సంఖ్యలో అభిమానులు, అధికారులు విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు. దృశ్య కలల అకాడమీ చైర్మన్ కుదుపూడి సత్యశైలజ, హితకారిణి సమాజం చైర్మన్ కాశీ బాలముని కుమారి, ఏపీ స్టేట్ అగ్రికల్చర్ మిషన్ సభ్యులు జున్నూరి బాబీ, వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్ జిలానీ, మరియు కార్యవర్గ సభ్యులు, అమలాపురం ఆర్డీవో వసంతరాయుడు, కొత్తపేట ఆర్డీవో ముక్కంటి, రామచంద్రపురం ఆర్డీవో సింధుసుబ్రమణ్యం, వికాస పీడీ లచ్చారావు, ఏపీఈపీడీసీఎల్ డీఈ మోకా రవికుమార్, ముమ్మిడివరం మున్సిపల్ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్, జెడ్పీటీసీలు కొనుకు గౌతమి, గన్నవరపు శ్రీను, కసిరెడ్డి అంజిబాబు, పందిరి హరి, సతీష్ రాజు, గద్దం సంపత్ రావు, వైయస్ఆర్సీపీ అమలాపురం టౌన్ ప్రెసిడెంట్ సంసాని నాని, అమలాపురం మున్సిపల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, పంచాయతీరాజ్ ఈఈ చంటిబాబు, డీఈ అన్యము రాంబాబు, డీఈ రాజ్ కుమార్, అల్లవరం ఎంపీడీఓ సరోవరరావు, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివశంకర ప్రసాద్, అమలాపురం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ శంకర్ రావు, అమలాపురం పోలీస్ డిపార్ట్ మెంట్ వారు, డ్వామా పీడీ, ఎమ్మార్వోలు, జిల్లా, మండల రెవెన్యూ అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు ఉన్నారు.

జనసేన నేతకు ఘన సత్కారం

విశాలాంధ్ర - కాకినాడ : నూతన సంవత్సర సందర్భంగా ఆదివారం కాకినాడ రూరల్ నియోజకవర్గం జనసేన శ్రేణులు గజమాలలతో, పూలబోకేలతో, శాలువాలతో జనసేన పిఏసి సభ్యులు, కాకినాడ రూరల్ ఇన్‌చార్జ్ పంతం నానాజీని ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. తదేకం ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ట్రై సైకిల్‌ను దివ్యాంగునికి అందజేశారు.

ప్రభుత్వ పథకాలకు బ్యాంకర్లు అండగా నిలవాలి

విశాలాంధ్ర- ఏలూరు : ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు బ్యాంకర్లు అండగా నిలిచి రుణాలు ఇచ్చే విషయంలో ఉదారత చూపాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కోరారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం కలెక్టర్‌ను డీసీసీ కన్వీనర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ యం.జి.కె. మూర్తి, ఎల్‌డిఎం వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు రుణాలు అందించడంలో మరీ ముఖ్యంగా కౌలు రైతులకు రుణాలు ఇచ్చే విషయంలో ఉదారత చూపాలన్నారు. ప్రతి ఒక్కరి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించే దిశగా బ్యాంకర్లు మరింత చొరవ చూపాలన్నారు.

నేడు స్పందన

విశాలాంధ్ర - ఏలూరు : కలెక్టరేట్ కార్యాలయం లోని గోదావరి సమావేశ మందిరంలో సోమవారం 'స్పందన' కార్యక్రమం యధావిధిగా నిర్వహించబడుతుందని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని డివిజనల్, మండల, మున్సిపల్ కార్యాలయాలల్లోను 'స్పందన' కార్యక్రమం యధావిధిగా నిర్వహించబడుతుందన్నారు. ఫిర్యాదుదారులు తప్పనిసరిగా కోవిడ్ నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు.

ప్రార్ధనా మందిరాల్లో ప్రత్యేక ప్రార్ధనలు

విశాలాంధ్ర-టి.నరసాపురం: మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. టి నరసాపురం, పుట్రేపు, ప్రకాష్ నగర్, బొర్రంపాలెం, గండిగూడెం, మక్కినవారిగూడెం, కేతవరం తదితర గ్రామాల్లోని ప్రార్ధన మందిరాల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. మర్రిగూడెంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించు కొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయా చోట్ల నిర్వహించిన కార్యక్రమాల్లో యునైటెడ్ పాస్టర్స్ అసోషియేషన్ గౌరవ అధ్యక్షులు కురసం నిరీక్షణరావు, అధ్యక్షులు జి. జ్ఞాన రాజు, సిహెచ్ హెూషేయ, సిహెచ్ రమేష్, టి. ప్రసన్న కుమార్, దానియల్ రాజ్, ప్రసన్న రాజు, రాజు, అకుల, కృపాదానం, తదితరులు ఉన్నారు.

సమస్యలకు పరిష్కారం లభించేనా?

పూర్తిస్థాయిలో హాజరుకాని అధికారులు, ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర-మండవల్లి: నూతన సంవత్సరంలో తొలి విడతగా ఈ నెల 2 నుంచి 7 వరకు మండలంలో అన్ని పంచాయతీల వద్ద గ్రామసభలు జరుగనుండగా పూర్తి స్థాయిలో అధికారులు హాజరై సమస్యలకు పరిష్కారాలు చూపుతారా అనేది సర్వత్రా ఆసక్తిగా మారింది. గతంలో గ్రామసభలు మొక్కుబడిగా నిర్వహించి అధికారులు చేతులు దులుపుకునేవారనే విమర్శలు వెల్లువెత్తుతుండ డం... ఐక్యవేదిక నాయకులు అధికారుల విధులను పదేపదే గుర్తుచేస్తు ఉండటంతో గ్రామసభల నిర్వహణకు ముందుగానే అధికారులు షెడ్యూలు సిద్ధి చేశారు. గతంలో సమస్యలను ఎంత వరకు పరిష్కరించారు, కొత్తగా చేపట్టాల్సిన పనులపై చర్చ, పంచాయతీ ఆదాయ వసరులు, ఖర్చులు, బకాయిల వివరాలు తెలపాల్సి ఉండటంతో పాటు ప్రభుత్వ పథకాలు అర్హులకు అందుతున్నాయా లేదా అనేది వివరించాల్సి ఉంది. ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామసభల్లో మండలస్థాయి అధికారులు పూర్తిగా హాజరుకాకపోవటం, ప్రజాప్రతినిధులు అరకొరగానే హాజరవుతు ఉండటం, ప్రజల్లో చైతన్యం అంతంత మాత్రంగానే ఉండటంతో గ్రామాల్లో ప్రధాన సమస్యల పరిష్కారానికి మార్గాలు చూపకుండానే గ్రామసభలను సమాప్తం చేసేస్తున్నారు. గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోకపోవటంతో సభల నిర్వహణా లక్ష్యం నీరు గారుతోంది. ప్రధానంగా మండలంలోనే ఏకైక మేజరు పంచాయతీగా ఉన్న మండవల్లి గ్రామసభల్లోనే అధికారులు పాల్గొనటం లేదు. పౌరులు ప్రస్తావించిన అంశాలపై స్పందించాల్సిన ప్రజాప్రతినిధులను మరచి నామినేటెడ్ పోస్టుల్లో ఉన్న వారు వేదికలపై అధిక శాతం ఆశీనులవుతున్నారు. హైవే విస్తరణ పనులతో మండవల్లిలో జాతీయ రహదారికిరువైపులా ఉన్న తాగునీటి పైపులైన్లు ధ్వంసం అవుతుండ టంతో ప్రజలు తాగునీటి కోసం ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. చెరువు గట్టున ఆర్వో ప్లాంటు నిర్వహణ సజావుగా లేకపోవటంతో నిభంధనలకు విరుద్ధంగా అనుమతులతో పనిలేకుండానే ప్రైవేటు ఆర్వో ప్లాంట్లలో నీటి విక్రయాలు సాగుతున్నాయి. ప్లాంట్ల వద్ద నీటిధరల పట్టికలు లేకపోగా, నీటి నాణ్యతను అధికారులు పట్టించుకోవటం లేదనే వాదనలున్నాయి. లక్షలాది రూపాయలతో చెత్త సంపద కేంద్రాలు నిర్మించినా శివారులోనే చెత్తను తగులబెడు తున్నారు. పోలీస్‌స్టేషన్ సెంటరు నుంచి గ్రామంలోకి వెళ్లే రహదారిలో దుకాణ సముదాయాలవల్ల లంక గ్రామాలకు వెళ్లే ఆక్వా ఉత్పత్తులు, లారీ రాకపోకలకు తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఈ ఏడాది ఆరంభంలో సాగే గ్రామసభల్లోనైనా లక్ష్యం నెరవేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో పాల్గొని ప్రజలకు సుపరిపాలన అందించాలని పలువురు కోరుతున్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

100 మందికి వైద్యపరీక్షలు

విశాలాంధ్ర - సీతానగరం : నూతన సంవత్సరం పురస్కరించుకొని సీతానగరం గ్రామంలో ని కస్తూర్బా గాంధీ ఆశ్రమంలో డాక్టర్ రాజేష్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 100 మందికి వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. పేద ప్రజలకు వైద్యం అందించడమే లక్ష్యమని డాక్టర్ రాజేష్ తెలిపారు. కె భాస్కర్ ప్రసాద్, కె నరసింహారావు, వెంకటలక్ష్మి, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పరిపాలనా సౌలభ్యం కోసమే...

విశాలాంధ్ర, దేవరపల్లి: స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో స్టేషన్ ను దేవరపల్లిలో గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఆదివారం ప్రారంభోత్సవం చేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో దేవరపల్లి మండలం కొవ్వూరు పరిధిలో ఉండేదని ప్రస్తుతం దేవరపల్లిలో ఏర్పాటు చేయడం వలన పరిపాలనాపరమైన సౌలభ్యం ఏర్పడుతుందన్నారు. డిఎస్‌పి రాంబాబు, సీఐ సత్యనారాయణ, ఎస్ ఐ బసంతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సుదర్శన హోమం

విశాలాంధ్ర దేవరపల్లి: భూదేవి శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద సుదర్శన హోమం అంగరంగ వైభవంగా జరిగింది. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉత్సవాల్లో భాగంగా సుదర్శన హోమం చేశారు. ఉదయం స్వామివారికి అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ చేశారు. వివిధ పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. దేవరపల్లి పరిసర గ్రామాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కన్నబాబుకు ఘన సన్మానం

విశాలాంధ్ర - కాకినాడ : రూరల్ శాసనసభ్యులు క్యాంపు కార్యాలయంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అధికారులు, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మధ్య కాకినాడ రూరల్ శాశనసభ్యులు, మాజీ మంత్రి, కాకినాడ జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కురసాల కన్నబాబును కాకినాడ రూరల్ నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, ప్రముఖ సినీ దర్శకులు కురసాల కళ్యాణ్ కృష్ణ తదితరులు ఘనంగా సన్మానించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెంలో నూతన సంవత్సర వేడు కల్లో భాగంగా నియోజకవర్గంలో నుంచి పలువురు మద్దతుదారులు, శ్రేయోభిలా షులు, అభిమానులు పెద్దిపాలెం గ్రామానికి చెందిన యువ నాయకురాలు అనూష యాదవ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన క్యాలెండర్‌ను యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుర్రా శ్రీనివాసరావు, పెద్దింశెట్టి వెంకటేశ్వరరావులతో కలిపి ఆవిష్కరించారు. దేవర వెంకటరమణ, మువ్వల శ్రీను, గంగరాజు, మొల్లి కొండలరావు, నైదాన రఘు, కిల్లాడ నూకరాజు అభిమానులు పాల్గొన్నారు.

భోజనం సరఫరాకు టెండర్ల ఆహ్వానం

విశాలాంధ్ర - ఏలూరు: జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో రోగులకు భోజనం సరఫరా చేసేందుకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత దరఖాస్తు ఫారాలు జిల్లా కోఆర్డినేటర్ హాస్పటల్ సర్వీసెస్ కార్యాలయంలో సోమవారం 7వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయన్నారు. ఇతర వివరాలకు జిల్లా కో-ఆర్డినేటర్ హాస్పటల్ సర్వీసెస్ కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు.

కలెక్టర్‌కు ఎస్పీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర, ఏలూరు: నూతన సంవత్సరాన్ని పురస్కరించు కుని ఆదివారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ... కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. పూల మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు విశేష కృషి చేస్తున్న ఎస్పీ రాహుల్ దేవ్ శర్మకు సీనియర్ ఐపిఎస్‌గా పదోన్నతి లభించడంతో కలెక్టర్ ఆయనకు అభినందనలు తెలిపారు.

లబ్ధిదారులకు పింఛన్ అందజేత

విశాలాంధ్ర - వేలేరుపాడు : ఎన్నికల్లో జగన్ ఇచ్చిన హామీ మేరకు దశలవారీగా పెన్షన్ పెంచుతూ లబ్ధిదారులకు అందజేస్తున్నట్టు వైస్ ఎంపీపీ కేశగాని వెంకటేశ్వరమ్మ అన్నారు. పింఛన్‌ను ఆదివారం ఆమె లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ, ఎన్నో కుటుంబాలకు ఆధారమైన పెన్షను ఆలస్యం చేయకుండా ప్రతినెల 1వ తారీకునే ఇస్తున్నారని పేర్కొన్నారు. పెన్షన్ పెంపుపై చాలామంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ కేసగాని శ్రీనివాస్ గౌడ్, వాలంటీర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

DLR COLLEGE PG COURSES

(Affiliated to Adikavi Nannaya University)

Gollala Mamidada, Kakinada Dist.,(AP),

Phone:0884-2319568 Website: www.dlrcollege.org

M.Sc.(Organic Chemistry) & M.Sc.(Analytical Chemistry)

UNFILLED/CATEGORY-B SEATS ADMISSIONS 2022-23

Few Unfilled/Management (Category-B) quota seats are available in both M.Sc.(Organic Chemistry) and M.Sc.(Analytical Chemistry) Courses. Eligible candidates may attend the institutional Spot Admissions in the college on or before 05-01-2023 with all original certificates & necessary fee.

Contact: 9573545333, 8790801999, 9866123959